“అభినందనలు మిస్టర్ విశ్వనాథ్. . . ” విశ్వుకి నిన్ననే పరిచయం అయ్యాడు డాక్టర్ మహంతి. “అసలు చెప్పడమే కాని వినే అలవాటు లేని మా ఉపాధ్యాయని శ్రోతగా మార్చేసావూ అంటే నువ్వు సామాన్యుడివి కాదు. . . ఇక నో ప్రాబ్లమ్. . . ఉపాధ్యాయగారినిక ఏ అనారోగ్యమూ ఇబ్బంది పెట్టదు. నూరేళ్ళు బ్రతికేస్తారాయన.”

ఈ స్టేట్‌మెంట్‌కి జవాబు చెప్పకుండా వుండలేకపోయాడు విశ్వు. “అనారోగ్యంతో వున్న మనిషి ఆయుష్షుని పెంచేది డాక్టర్లు కాదని తేలిపోయింది మహంతిగారూ. ఈ మధ్యనే అమెరికాకి చెందిన సోషియాలజిస్ట్ ‘ఎల్లెన్‌బడ్లర్’ హంగేరియాకి చెందిన ఎపిడిమాలజిస్ట్ ‘స్లాన్‌స్మవ్‌కాసి’ సైంటిఫిక్‌గా నిరూపించారు”

ఉత్సుకతగా చూసారు ఉపాధ్యాయ. . . అది తన మేధస్సుని మరింతగా ఎరుకపరచాలని విశ్వు చేస్తున్న ప్రయత్నంగా బోధపడిన కృషి సైతం అబ్బురంగా చూసింది. ఎంత కోటీశ్వరుడికైనా బ్రతుకు మీద ఆసక్తి చావదని తెలిసిన విశ్వు ఇక్కడ తెలివిగా అవకాశాన్ని తీసుకుంటున్నాడు.

“అరవై అయిదు సంవత్సరాలు దాటిన సుమారు ఇరవైమూడు వేల మంది పేషెంట్సుని వాళ్ళ ఆరోగ్యం గురించి మూడే మూడు ప్రశ్నలు అడిగారట. ఒకటి నీ ఆరోగ్యం చాలా బాగుందా. రెండు నీ ఆరోగ్యం బాగుందా అని. మూడు నీ ఆరోగ్యం క్షీణించిపోయిందా అని. కొందరు చాలా బాగుంది అన్నారు. మరికొందరు బాగుంది అన్నారు. ఇంకొంతమంది బాగా క్షీణించిపోయింది అన్నారు. ఇందులో బాగా క్షీణించింది అన్నవారు బాగుంది, చాలా బాగుంది అన్న వ్యక్తుల కన్నా ముందుగా అంటే నాలుగు సవత్సరాల వ్యవధిలోనే ప్రాణాలను కోల్పోయారు. దీన్ని బట్టి ఈ సర్వేలో ఎక్స్‌పర్టులు తేల్చిన విషయం ఏమిటంటే జబ్బుపడినా ఆయుష్షుని కాపాడేది జబ్బు విషయంలో ఆయా పేషెంట్సుకున్న ససెప్టిబిలిటీ. . . ఆ ససెప్టిబిలిటీకి దోహదం చేసేది ఆ వ్యక్తులకి చెందిన కుటుంబాల్లోని పూర్వీకులు రోగాల చరిత్ర కూడా. మొత్తానికి పేషెంట్సుని అమితంగా ప్రభావితం చేసేది బ్రతకాలనే ఆశ, బ్రతుకుతాననే ఆశావాదం అన్నది నిపుణులంతా తెలుసుకున్న సత్యం.” చెప్పాల్సిందంతా చెప్పిన విశ్వు క్షణం ఆగి ఉపాధ్యాయగారికేసి చూసాడు. “ఇపుడు ఉపాధ్యాయగారు కూడా నూరేళ్ళు బ్రతుకుతారన్నది నిర్వివాదాంశం. ఎందుకంటే ఆశావాదిగానే ఆయన ఇంత సుస్థిరమైన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోగలిగారు కాబట్టి. వేల మందికి అన్నం పెట్టగలుగు తున్నానన్న సంతృప్తితో బ్రతకడంతో బాటు వేల కుటుంబాల ప్రార్ధనలే నిన్న ప్రమాదం నుంచి ఆయన్ని కాపాడాయన్నది మనమంతా అంగీకరించాల్సిన నిజం”

కృషికి మతిపోతోంది విశ్వు చాతుర్యం చూస్తుంటే . . .మొన్నెప్పుడో ఓ మామూలు వీధి దొంగగా పరిచయమైనవాడు ఆ తర్వాత క్విజ్‌పోటీలో మేధావి కూడా అనిపించిన మనిషి చివర నీచంగా ఆలోచించగల హీనుడు కూడా అనుకుంటే ఇదేమిటి ఇన్ని రూపాల్లో కనిపిస్తున్నాడు.

ఇంత లోతుగా చొచ్చుకుపోతున్న ఈ వ్యక్తి ఏం ఆశించి ఇంత విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. అసలు దేన్నీ ఓ పట్టాన అంగీకరించని తాతయ్య సైతం మత్తులో కూరుకుపోతున్నాడేం. . .

ఆమె ఆలోచనల నుంచి ఇంకా తేరుకోనే లేదు.

ఇంటి లోపలికి దూసుకువస్తున్నాడు మాథుర్. . . అసిస్టెంట్ కమీషనరాఫ్ పోలీస్... వస్తూనే అందర్నీ గ్రీట్ చేసాడు. ప్రత్యేకించి ఉపాధ్యాయగారితో చెప్పాడు "నిన్న కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సంఘటనలకి కారణం తెలుసుకోగలిగాం ఉపాధ్యాయగారూ... అది జరిగింది టెర్రరిస్టుల మూలంగానో లేక మిమ్మల్ని అపహరించాలనో కాదు."

ఎసిపి మాథుర్ విశ్వ కేసి చుశాడు. . .

తను అనుకున్న నిజాన్ని సాధించిన సంతృప్తితో కృషి తేలుకుట్టిన దొంగలా రెడ్‌హేండెడ్‌గా దొరికిన డెకాయిట్‌లా కనిపిస్తున్న విశ్వని గమనించింది ఏకాగ్రతగా.

నుదుట పట్టిన స్వేదాన్ని తుడుచుకుంటున్నాడు విశ్వ దిక్కులు చూస్తూ. అప్పుడు సమయం ఉదయం తొమ్మిది గంటలు.

0 0 0

"అహమాదిశ్చ మధ్యంచ భూతానాం అంత ప్రవచ. . ." గంభీరంగా ఓ శ్లోకాన్ని వల్లించి ఆగింది గీతాదేవి. . . అప్పటిదాకా మూసుకున్న కనురెప్పల్ని తెరిచి తనకు అభిముఖంగా కూర్చున్న భక్తులందనీ ఓమారు పారవశ్యంగా చూసింది. "ప్రాణుల మొదలు మధ్య చివర నేనే. . . జనన జీవన మరణాలన్నీ నేనే. . నువ్వు పుట్టింది నాలోనే... నాకే - నువ్వు బ్రతికేది నాతోనే. . . నువ్వు చివర ఐక్యమయ్యేది నాలోనే. . . ఇది గీతా సారాంశం."

వయసులో వున్న అమ్మాయిలు నలుగురు కాషాయ వస్త్రధారిణులైన ఆమెకు వింజామరలు వీస్తుంటే మళ్ళీ కళ్ళు మూసుకుంది దేవి. పాతికేళ్ళ వయసు దాటని దేవి ప్రతి ఉదయమూ ఇలా భక్తులకి దర్శనమిస్తూ ఉంటుంది. అవసరాన్ని బట్టి ఒక్కోమారు అత్యవసర దర్శనాలనీ అందించి భక్తుల్ని తరింపచేస్తుంది. ఆ విషయం నగరంలో వున్న ఖరీదైన వ్యక్తులకు మాత్రమే తెలుసు.

సుమారు మూడు సంవత్సరాల క్రితం జూబిలీ హిల్సులోని ఓ ఖరీదైన భవంతిని అద్దెకు తీసుకున్న దేవి ఆధ్యాత్మికమైన ఉపన్యాసాల్ని అందిస్తూ ప్రముఖుల్ని ఆకర్షించి క్రమంగా ఆ ఇంటిని సొంతం చేసుకుంది.

దానిక్కారణం ఆమె అసాధారణ సౌందర్యమే కాక అద్భుతమైన వాక్చాతుర్యం కూడా... ఆమె ఎక్కడినుంచి వచ్చిందో, అసలు జీవితాన్ని ఎలా ప్రారంభించిందో తెలీదు కాని వేదాల్ని, ఉపనిషత్తుల్ని బాగా చదివిందని ఆదిలోనే అందరికీ అర్థమైంది... అలాగే భావించారు. ఆ భవంతిని అద్దెకిచ్చిన ఓ ఐ ఏ యస్ ఆఫీసరూ, అతడి ఇద్దరి కొడుకులు కూడా పైకెగురుతున్న

ఆఫీసరు ఆమె భక్తిలో మునిగాడు. ఆనక వయసులో వున్న కొడుకులూ పనులు మానుకుని ఆమెను కొలవడం ప్రారంభించారు. ఈ కొలవడమన్నది ఒకరికొకరికి తెలియకుండా కొనసాగించడంతో ఆనక భక్తి కాస్త రక్తి దాకా అక్కడి నుంచి కొట్టుకుని విడిపోవడం దాకా కంటిన్యూ అయ్యింది. అప్పుడు ముగ్గుర్నీ ఒకేసారి బెడ్‌రూంలో కలుసుకున్న దేవి "అహంకార విమూఢాత్మ కర్తాయతి మాన్యతే" అంది. . . ఆ వాక్యానికి అర్థమేమిటో తెలీని ముగ్గురితో "అహంకార వ్యామోహంలో చిక్కుకున్నవాడు కర్తని నేనే, కర్మ క్రియల్ని నేనే అని భావిస్తాడు. తప్పు జరిగిందంతా మన 'ఖర్మ' అని సరిపెట్టుకోడు అన్న జ్ఞానోదయాన్ని గావించి ఇంటి నుంచి బయటికి నెట్టింది.

ఆ తర్వాత ఈ రకం ఆధ్యాత్మిక ప్రక్రియల ద్వారా చాలా మంది ప్రముఖుల్ని ఆకర్షించి తన వ్యాపారాన్ని పటిష్టం చేసుకుంది. ఇప్పుడు ఆమె భక్తుల్లో రాజకీయ నాయకులున్నారు. . . బ్యూరోక్రాట్స్, ఆఫీసర్లూ, వ్యాపారవేత్తలూ వున్నారు. . .ఆమె ఆశీస్సులతో చాలామంది చాలా సాధించగలుగుతున్నా ఏ రోజూ ఆమె బయటికి వెళ్ళదు. . . ఓ రాజకీయ నాయకుడి పదవిని కాపాడాలి అంటే తనకున్న అందమైన పెదవిని అందించడం గాని. ఓ ఇండస్ట్రియలలిస్టుకి కావాల్సిన టెండర్ని సాధించడంలో బెడ్ మీద 'థండర్'లా కదలడం గాని అంతా ఆమె పడక గదిలోనే జరిగిపోతుంది. . . కాకపోతే ప్రతిదానికీ ఓ రేటు వుంటుంది. అలా సంపాదించేది కూడా లోక కళ్యాణార్థమే అన్నది ఆమె అభిప్రాయం.

అసలు ఆమె ఏమిటీ అన్నది చాలామంది ప్రముఖులకు తెలిసినా ఏ రోజూ ముక్కులమీద వేళ్ళేసుకోలేదు. అసలు ఆమె ఏకాంత సన్నిధి ఓ అరుదయిన పెన్నిధి అనే అభిప్రాయం చాలామందికి ఏర్పడిపోయింది. అందుకే అక్కడికి రాగానే ఓ భావాతీత ధ్యానంలోకి జారిపోయినట్టు పులకించిపోతూ ఆమె ఎవర్ని పిలుస్తుందా అనే ధ్యానంతో కళ్ళు మూసుకుంటారు. అంతకు ముందే నిర్ణయించబడిన షెడ్యూల్ ప్రకారం భక్తుల్లో ఎవరో ఒకరికే ఏకాంతసేవకి అవకాశం ఇస్తుంది దేవి. . .

"భక్తా" రెండు నిముషాల ధ్యానం తర్వాత ఆమెకు అభిముఖంగా ముందు వరుసలో కూర్చున్న రామనాథచౌదరికి సంజ్ఞ చేసింది. "మీ సమస్యని వినాలని ఉత్సాహ పడుతున్నాం"

అంతే. . .ఉదయం పూజలో ఇంకెవరికీ అవకాశం ఉండదన్నట్టుగా మిగతా వ్యక్తులు లేచి వెళ్ళిపోగా గంభీరంగా నడుచుకువెళుతున్న దేవి వెనుక ఏకాంత మందిరంలో అడుగుపెట్టాడు చౌదరి.

మరో ఐదు సెకండ్లలో ద్వారం మూసుకుంది.

ఆమె నేలమీద ఆసీనురాలైంది ముందు. . . ఐదు నిముషాలలో అటాచ్డ్ బాత్‌రూంలో స్నానం చేసి వచ్చాడు చౌదరి. . . అది ఆచారం. ఆమె అనుమతి కోసం అన్నట్టుగా చౌదరి ఎదురు చూస్తుంటే నెమ్మదిగా పైకి లేచింది. . . "మృత్యు: సర్వహరశ్చహమ్. . ." అన్ని

అప్పటికే పేకెట్టుని బెడ్‌పై ఓ మూల వుంచాడు. అందులో వున్న కరెన్సీ ఎంతని అడగలేదు. అడగదు - చౌదరి స్థాయి తెలుసు కాబట్టే అంతకు పూర్వంలాగే ఈ రోజూ నిశ్శబ్దంగా వివస్త్రగా మారింది.

అరనిముషం వ్యవధిలో తన ముందు నగ్నంగా నిలబడ్డ దేవిని చూడటానికి కళ్ళు చాల్లేదు చౌదరికి. ప్రతిసారీ ఇంతే. ఆమెను ఎన్నిసార్లు అనుభవించినా తనివితీరదు. . . నిజానికి ఆమెది అందం కాదు ఇక ఎప్పటికీ వెనక్కి రాకూడదనిపించే అంతరిక్ష గవాక్షం. షూట్ ఎట్ సైట్ వారెంటులా వెంటనే చంపాలనో, చావాలనో అనిపించే కోరికలతో మండుతున్న చితాగ్నిగుండం. . .

"భక్తా. . . రా . . . నాలో ఐక్యం కా" అంది విల్లులా వంగిపోతూ. అనుభవాన్ని ఐక్యం కావడంగా అభివర్ణించే దేవిని బెడ్ మీదకి నడిపించబోయాడు ఉద్రేకంగా. "ఈ రోజు ఏకాదశి. . . మేం నేలమీదనే శృంగార క్రీడని ఇష్టపడతాం"

అదేశంలా ఆమెను సమీపించి నేల మీదకి నెట్టబోతుంటే "విద్ధకమునకు సిద్ధపడు" అంది.

"ఆ పనిలోనే వున్నాను" అన్నాడు ఆమె పైకి రాబోతూ.

"విద్ధకము అనగా వాత్సాయనుడి కామశాస్త్ర రీత్యా ఒకరి నొకరు బలంగా బంధించుకోవడం. నువ్వు చెయ్యాలనుకునే యుద్ధం కాదు" అణువంత కోపాన్ని అభినయించింది. . . ఆమె భాషతో ప్రతిసారీ కంగారుపడే చౌదరి ఆమె చెప్పినట్టు విద్ధకం పూర్తిచేసి ఆమెను ఆక్రమించాడు.

ఆ గదిలో గాలి వేడి సెగలుగా మారుతూంది.

వృద్ధాప్యం మూలంగా చౌదరి ఇబ్బంది పడటాన్ని గమనిస్తూ "తస్మాత్ సర్వేషు కాలేషు మామనుస్మర యధ్యచ.... నన్ను తలచుకుంటూ యుద్ధాన్ని కొనసాగించు" కళ్ళను అరమోడ్పులుగా మార్చి ఉత్సాహ పరిచింది "నీ సమస్యను వివరించు."

కొద్దిగా ఆగేడు. "నా మిత్రుడొకడికి మేషిన్ టూల్ ఫ్యాక్టరీ వుంది - ఈ సారి డిఫెన్స్ టెండర్ వాడికి రావాలి. . . మాకు ముఖ్యమైన పోటీ కృషి మెషిన్ టూల్స్ యజమాని ఉపాధ్యాయ. ఇంతవరకూ ఉపాధ్యాయ ప్రతిసారీ సాధిస్తున్న ఆ టెండర్ మేం సంపాదించాలి"

మృదువుగా నవ్వింది. . . " ఉపాధ్యాయ " మననం చేసుకుంటూ అంది "నీ చిరకాల ప్రత్యర్థి కదూ. . .సరే. . . ఉపాధ్యాయ నాలో ఐక్యం కావటానికి అవకాశం లేకపోయినా నీ కోరిక నెరవేస్తాను. . . "

"థ్యాంక్స్" లేచాడు యజ్ఞం పూర్తిచేసినట్టుగా. అయిదు నిముషాలలో బాత్‌రూంలో నుంచి బయటికి వచ్చాడు.

"నీ ఆయుధం ఎలా వుంది" అంది దేవి వున్నట్టుండి ఉలిక్కిపడ్డాడు. "నేను అడుగుతున్నది నువ్వు ఉపాధ్యాయపై సంధించిన విశ్వనాథ్ అనబడే ఆయుధం గురించి"

[illegible]

ఉపాధ్యాయ ఇంట్లో అడుగు పెట్టాడు. మహా మేధావి కాబట్టి ఇక దూసుకుపోతాడు. . .”అర నిముషం పాటు కళ్ళు మూసుకుంది ఏ దివ్యలోకాల్నో దర్శిస్తున్న తపస్వినిలా. ఆ తర్వాత మృదువుగా నవ్వింది.

“ఘటికుడే” అంది పారవశ్యంగా ” అతడ్ని ఓ మారు పంపండి ఐక్యం చేసుకోవాలనుంది.”

ఉలిక్కిపడ్డాడు చౌదరి. . . దేవి అడిగిందంటే ఇక తిరుగులేదు. అసలు ఇలా అడుగుతుందని చౌదరి ఏనాడూ ఊహించలేదు. . .

“నువ్వు కోరింది జరగాలీ అంటే అలాంటి సమర్థుడైన యువకుడితో మేం ఓమారు ఐక్యం కావాలి చౌదరీ. . రేపు రాత్రికి అతడ్ని పంపించు” ఆమె అడిగింది అర్ధరాత్రి ప్రత్యేక దర్శనానికి అని బోధపడిపోయింది. భక్తులతో కాక విడిగా రావచ్చు. . .

“అలా పంపితే నీ టెండర్ సమస్యని రేపు రాత్రిలోగా మేం పరిష్కరిస్తాం”

ఓ ఆదేశంలా చెప్పి ఆమె లోపలికి వెళ్ళిపోయింది.

ఇక మళ్ళీ దర్శనం వుండదు. . . మాట్లాడే అవకాశం లేదు. అదంతే. . . తప్పించుకోటానికి ఈ ఒక్కసారితో తీరే పనికాదు. దేవి మూలంగా చాలా పనుల్ని సాధించాడు. . . ఇప్పుడు అడిగే టెండర్ వ్యవహారమూ సామాన్యమైనది కాదు. అది సాధించగలిగితే తనకి కనీసం యాభై లక్షల కమీషన్ దక్కుతుంది.

విశ్వని పంపటానికే తీర్మానించుకున్నాడు చౌదరి.

అప్పుడు సమయం ఉదయం తొమ్మిది గంటల రెండు నిముషాలు. . .

0 0 0

“కేవలం మిమ్మల్ని టెర్రరైజ్ చేయటానికి ఎవరో చేసిన ప్రయత్నం అది” ఎసిపి మాధుర్ కంక్లూడ్ చేశాడు విశ్వపై నుంచి దృష్టి మరల్చకుండా. . .

ఉపాధ్యాయకి బోధపడలేదు మాధుర్ చెబుతున్నదేమిటో.

విషయం మరింత స్పష్టంగా అర్ధమయ్యేట్టు చేసే ప్రయత్నంలా కృషి మాధుర్ని అడిగింది “అలాంటి ప్రయత్నం వలన ఎవరికి ఉపయోగం?”

“మీకు, నాకు లేకపోవచ్చు మిస్ కృషి. ఉపాధ్యాయగార్ని కాపాడగలిగామనే క్రెడిట్ కోసం ఎవరో ఈ పని చేసి వుండొచ్చుగా”

హఠాత్తుగా అక్కడ నిశ్శబ్దం ఆవరించింది.

ఉపాధ్యాయగారి మొహంలో రంగులు మారాయి.

విశ్వని యిరికించగలిగిన సంతృప్తితో కృషి తాతగారికేసి చూస్తుండగానే ఫోన్ రింగయింది.

రిసీవర్ని సాలోచనగా అందుకున్న ఉపాధ్యాయగారు “ఎస్. స్పీకింగ్” అన్నాడు ముందు.

ఆ తర్వాత అర నిముషం పాటు రిలీఫ్‌గా విని ఫోన్ క్రెడిల్ చేశాడు.

"సరైన ఆధారాలు లేకుండా మాట్లాడ్డం అవివేకం మిస్టర్ మాధుర్. . ." చెప్పారు ఉపాధ్యాయగారు నిట్టూర్చుతూ. "ఇప్పుడే మీ కమీషనర్ ఫోన్‌చేసి చెప్పాడు.... కాచిగూడా పోలీసులకి కాన్ఫరెన్స్ హాల్లో స్మోక్ బాంబ్ పెట్టిన నేరస్థుడు పట్టుబడ్డాడు"

"వ్వాట్" నిశ్చేష్టుడిలా అడిగాడు మాధుర్.

"అంతే కాదు. . . నన్ను కిడ్నాప్ చేసే ప్రయత్నంలో అడ్డం వచ్చిన విశ్నుని గాయపరిచినట్టుగా దాన్ని కూడా అంగీకరించాడట" ఉపాధ్యాయగారు చెప్పిందంతా విన్న మాధుర్ ఇక అక్కడ నిలబడలేదు. తన పై అధికారి చెప్పిందాన్ని కాంట్రాడిక్టు చేయలేనట్టుగా శలవు తీసుకుని కాదు - క్షమార్పణలు చెప్పి మరీ వెళ్ళాడు.

కృషి తెల్లబోయి చూస్తుంది విశ్నునే. . . అతడి మొహంలో ఏ భావమూ వ్యక్తం కావడం లేదు. . . అసలు చేసింది విశ్ను అయితే మరెవరో నేరాన్ని అంగీకరించడ మేమిటి.. .

తలవంచుకుని నిలబడ్డ విశ్నుతో అన్నారు ఉపాధ్యాయగారు "జరిగిందానికి బాధ పడుతున్నావా"